జాతీయ వార్తను ఈ-పేపర్‌లోనూ, డబ్ల్యుడబ్ల్యూడబ్ల్యూ.జాతీయవార్త.కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..
జాతీయ వార్త తెలుగు దినపత్రిక
మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రికలో ప్రచురిస్తాం. మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761
epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

ఆదివారం | 30-08-2026 | శ్రీకాకుళం | సంపుటి: 3 సంచిక: 779 పేజీలు: 4 ధర: రూ.7

మాజీ మంత్రి ధర్మానపై..

కేసు నమోదు

హుదూద్ తుఫాన్ బాధితుల ఇళ్ల ప్రవేశాల వ్యవహారంలో పోలీసుల కీలక చర్య

శ్రీకాకుళం, ఆగస్ట్ 29 (వార్త): హుదూద్ తుఫాన్ బాధితుల ఇళ్ల ప్రవేశాల వ్యవహారం కీలక మలుపు తిరిగింది. మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావుపై శ్రీకాకుళం రూరల్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది.

హౌసింగ్ పీడీ వినేవిక ఆధారంగా చర్యలు..

2026 మే 14న జరిగిన గృహ ప్రవేశాల ఘటనపై హౌసింగ్ విభాగం ప్రాజెక్ట్ డైరెక్టర్ (పీడీ) ఇచ్చిన నివేదిక ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేసినట్లు సమాచారం.

అనధికారికంగా ఇళ్లను ప్రారంభించారనే ఆరోపణలు..

బాధితులకు కేటాయించిన ఇళ్లను అనధికారికంగా ఓపెన్ చేయించారనే ఆరోపణలపై హౌసింగ్ అధికారులు విచారణ జరిపి పోలీసులకు నివేదిక అందజేశారు.

ఎఫ్ఐఆర్‌తో దర్యాప్తు ముమ్మరం..

కేసు నమోదు కావడంతో పోలీసులు దర్యాప్తును వేగవంతం చేశారు. అవసరాన్ని బట్టి మాజీ మంత్రిని విచారణకు పిలిచే అవకాశం ఉన్నట్లు అధికారులు తెలిపారు. దర్యాప్తులో వెలుగులోకి వచ్చే అంశాల ఆధారంగా తదుపరి చర్యలు ఉంటాయని అధికారులు స్పష్టం చేశారు.

ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించిన ..

అడిషనల్ సీఈఓ ఢిల్లీరావు

మందస, ఆగస్ట్ 29(వార్త):

మందసలో జరుగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్(ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని అడిషనల్ సీఈఓ, ఐఏఎస్ అధికారి ఢిల్లీరావు శనివారం ఆకస్మికంగా పరిశీలించారు. మందస గ్రామ పరిధిలో గల పోలింగ్ స్టేషన్లు 139, 140లను పరిశీలించారు. మందస మండలానికి సంబంధించిన నర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. అర్హులుగా ఉన్న ఏ ఒక్క ఓటరు కూడా జాబితా నుంచి తొలగించకూడదని ఆదేశించారు. నో మ్యాపింగ్ 570, లాజికల్ ఎర్రర్స్ 3,075 కలిపి 3,645 కేసులు ఉన్నట్లు తెలిపారు. ఇప్పటివరకు 3,221 హియరింగ్స్ పూర్తయ్యాయని తెలుసుకున్నారు. కార్యక్రమంలో మందస తహసీల్దార్ బి.శ్రీహరి పాల్గొన్నారు.

హానికర పరిశ్రమలకు

భూములివ్వం

- కెమికల్ పార్క్ భూసేకరణ గ్రామసభలో

రైతులు, మత్స్యకారుల స్పష్టీకరణ

సంకటమ్మా, ఆగస్ట్ 29 (వార్త): "భూములు కోల్పోయి.. ఆరోగ్యాలు దెబ్బతినే హానికర పరిశ్రమలకు మా భూములు ఇచ్చేది లేదు" అంటూ రైతులు, మత్స్యకారులు తేల్చిచెప్పారు. సంకటమ్మాళి మండలంలోని వడ్డితాండ్ర సచివాలయం వద్ద శనివారం కెమికల్ పార్క్ కోసం ప్రతిపాదిత భూసేకరణపై గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు, మత్స్యకారులు తమ అభ్యంతరాలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. కెమికల్ పార్క్ ఏర్పాటైతే తమకు ఉన్న భూములు, తీరప్రాంత జీవనాధారాలు కోల్పోయే ప్రమాదం ఉందని మత్స్యకారులు ఆవేదన వ్యక్తం చేశారు. పరిశ్రమల వల్ల పర్యావరణం, సముద్రంపై ప్రభావం పడే అవకాశం ఉందని, తమ జీవనోపాధికి ఇబ్బందులు ఎదురయ్యే పరిస్థితుల్లో భూములు ఇచ్చేందుకు అంగీకరించబోమని స్పష్టం చేశారు. కెమికల్ పరిశ్రమల ఏర్పాటుకోసమే భూములు సేకరిస్తే ఇచ్చేందుకు సిద్ధంగా లేమని కొందరు రైతులు స్పష్టం చేశారు. అయితే ప్రాంతానికి ప్రయోజనం చేకూర్చే ఇతర పరిశ్రమలు ఏర్పాటు చేస్తే తమ అభిప్రాయాన్ని పరిశీలిస్తామని మరికొందరు రైతులు అధికారులకు తెలిపారు. తమ అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకున్న తర్వాతే భూసేకరణపై ముందుకు వెళ్లాలని కోరారు. కెమికల్ పార్క్ కాంప్లెక్స్ ఏర్పాటుకు సుమారు 3 వేల ఎకరాల భూమి అవసరమని అధికారులు గ్రామసభలో తెలిపారు. ఇందులో భాగంగా అవకాశం ఉందని తెలిపారు. ప్రాజెక్ట్ పల్ల కలగే ప్రయోజనాలను దృష్టిలో వడ్డితాండ్ర రెవెన్యూ పరిధిలో సుమారు 500 ఎకరాల భూమిని సేకరించేందుకు ఉంచుకుని అందరూ సహకరించాలని కోరారు. ప్రజల అభిప్రాయా లను వర్గాలు చేపడుతున్నట్లు వివరించారు. రైతులు, మత్స్యకారులు లేవనెత్తిన తెలుసుకునేందుకు మరోమారు గ్రామసభ నిర్వహిస్తామని వెల్లడించారు. ఈ అంశాలపై ఆర్డీవో కృష్ణమూర్తి స్పందించారు. కెమికల్ పార్క్ ఏర్పాటుతో ఈ గ్రామసభలో తహసీల్దార్ వేసుసుందరరావు, రెవెన్యూ అధికారులు, రైతులు, ప్రాంతం అభివృద్ధి చెందడంతో పాటు ఉద్యోగ, ఉపాధి అవకా శాలు పెరిగే మత్స్యకారులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న ..

ఎన్ఎస్‌డీ ఆకృతి

- జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా

శ్రీసత్య సాయి విద్యా విహార్ విద్యార్థుల ప్రదర్శన

పలస, ఆగస్ట్ 29 (వార్త): జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని రాయకృష్ణపురంలోని శ్రీ సత్యసాయి విద్యావిహార్‌లో విద్యార్థులు వినూత్న కార్యక్ర మంతో ఆకట్టుకున్నారు. పాఠశాల ఆవరణలో విద్యార్థులంతా సమన్వయంతో కూర్చుని 'ఎన్ఎస్‌డీ' (నేషనల్ స్పోర్ట్స్ డే) అక్షరాలని శనివారం రూపొందించారు. ఈ దృశ్యం చూపరులను విశేషంగా ఆకట్టుకుంది. క్రీడల ప్రాధాన్యాన్ని విద్యార్థులకు తెలియజేయడంతోపాటు, శారీరక దారుఢ్యం, క్రమశిక్షణ, సమష్టి భావనను పెంపొందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పాఠశాల యాజమాన్యం తెలిపారు. పెద్ద సంఖ్యలో విద్యార్థులు ఒకే ఆక్షరంలో కూర్చుని కార్యక్రమంలో భాగస్వాములవడంతో పాఠశాల ప్రాంగణంలో సందడి నెలకొంది. ట్రస్ట్ ట్రెజరర్ మల్లా రామేశం, కోర్‌లు కిరణ్, సింహాచలం, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

ఏం తినేట్టు లేదు..కొనేట్టు లేదు

-కూటమి పాలనలో

నిత్యావసరాల ధరల మోత

-సామాన్యుడి బతుకు భారం

- మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి

కొత్తూరు, ఆగస్టు 29(దర్పణ్): రాష్ట్రంలో టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన నాటి నుంచి నిత్యావసరాల ధరలు ఆకాశాన్నంటుతున్నాయని, ధరల నియంత్రణలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని వైస్సార్సీపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యురాలు, పాతపట్నం నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కూటమి పాలనలో పేద, మధ్యతరగతి కుటుంబాల మీద ధరల భారం తీవ్రంగా పడుతోందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. మిర్యం, పప్పులు, పంటనూనెలు, కూరగాయలు, చక్కెరతో పాటు వివరకు ఉప్పుపాయల ధరలు కూడా సామాన్యులకి అందనంత ఎత్తుకు చేరుకున్నాయని మండిపడ్డారు. మార్కెట్‌లో అక్రమ నిల్వలు, కృత్రిమ కొరతను అరికట్టడంలో సంబంధిత శాఖలు, అధికారులు సమర్థవంతంగా పర్యవేక్షించకపోవడం వల్లే వ్యాపారులు ఇష్టారాజ్యంగా ధరలు పెంచేస్తున్నారని ఆరోపించారు. గత మైనస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వ పాలనలో నిత్యావసర వస్తువుల ధరలు ఎల్లప్పుడూ సామాన్యులకు అందుబాటులోనే ఉండేవని గుర్తు చేశారు. రైతులకు మద్దతు ధర కల్పిస్తూనే, వినియోగదారులకు నాణ్యమైన సరుకులను సౌకర్యవంతంగా అందించి ప్రజలకు అండగా నిలిచారని తెలిపారు. జగనన్న ప్రభుత్వంలో మార్కెట్ యార్డులు, రైతు బజార్ల ద్వారా పకడ్బందీగా ధరల స్థిరీకరణ నిధిని ఉపయోగించి ధరలను అదుపులో ఉంచారని కొనియాడారు. ఒక్కపు ఆదాయాలు పెరగక, మరోవైపు నిత్యావసరాల ధరలు చుక్కలనంటుతూ తుందులంలో కుటుంబ బడ్జెట్ గాడితప్పడంతో సామాన్యుల తీవ్ర ఆందోళన చెందుతున్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రచార ఆర్భాటాలు, రాజకీయ విమర్శలు పక్కన పెట్టి, తక్షణమే ప్రత్యేక చర్యలు చేపట్టి నిత్యావసరాల ధరలను అదుపు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజల సమస్యలను విస్మరిస్తే రాబోయే రోజుల్లో కూటమి ప్రభుత్వంపై ప్రజల ఆగ్రహం తప్పదని రెడ్డి శాంతి తీవ్రంగా హెచ్చరించారు.

గిడుగు రామ్మూర్తి జయంతి వేడుకలు

సరుబుజ్జిలి, ఆగస్టు 29(దర్పణ్): తెలుగు భాషా పితామహుడు గిడుగు రామ్మూర్తి జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి తెరికిపెంట పంచాయతీ పరిధిలోపేటలో శనివారం పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు నందివాడ గోవిందరావు మాట్లాడుతూ రామ్మూర్తి పంతులు తమ గర్వపు జన్మించిన మహనీయుభాషను అని కొనియాడారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు బలరాజు, శ్రీనివాసరావు, తెలుగు పెంటు, పాఠశాల, పర్యవేక్షులేపేట, కాకతాళపల్లి ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్థులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

చంద్రబాబును కలిసిన సూర్యకృష్ణంరాజు

పలాస, ఆగస్టు 29 (దర్పణ్): ముఖ్యమంత్రి, తెదేపా జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడును రాష్ట్ర శ్రీకరుల సాధికారిక కమిటీ సభ్యుడు బూర్ల సూర్యకృష్ణంరాజు శనివారం మంగళగిరిలో మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన సుమారు 70 మంది యూనిట్ కమిషనర్లతో చంద్రబాబునాయుడు దాదాపు గంటన్నరపాటు సమావేశమై శ్రీకాకుళంలో పార్టీ కార్యకర్తలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నారని సూర్యకృష్ణంరాజు తెలిపారు. టీడీపీ బలోపేతంలో శ్రీకాకుళం కార్యకర్తల పాత్ర కీలకమని, వారి సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు సీఎం సమయం కేటాయించడం ప్రారాం స్థిర సంతం రించుకుందని తెలిపారు. చంద్రబాబుతో భేటీ తనలో మరింత ఉత్సాహాన్ని నింపిందని ఆయన తెలిపారు. ఇకపై పార్టీ కార్యక్రమాల్లో మరింత చురుగ్గా పాల్గొని, శ్రీకాకుళాన్ని తెదేపాను మరింత బలోపేతం చేసేందుకు రెట్టింపు ఉత్సాహంతో పని చేస్తానని సూర్యకృష్ణంరాజు స్పష్టం చేశారు.

నయనం ప్రధానం

పలాస, ఆగస్టు 29 (దర్పణ్): నేత్రదానంపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచు కుని, మరణానంతరం నేత్రాలను దానం చేసేందుకు ముందుకు రావాలని పలాస ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎ.లాంగోపాలరావు పిలుపునిచ్చారు. 41వ జాతీయ నేత్ర దాన పక్షోత్సవాల్లో భాగంగా కళాశాలలో శుక్రవారం నేత్రదానంలో విద్యార్థుల పాత్ర అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా నేత్ర వైద్యురాలి రోజంకి వెంకటరమణ మాట్లాడుతూ నేత్రదానం ద్వారా ఒక వ్యక్తి ఇద్దరికి చూపునిచ్చే అవకాశం ఉందన్నారు. మరణించిన వ్యక్తి నుంచి సేకరించిన కార్నియాను తర్వగా, సాధారణంగా ఆరు గంటల్లోపు నేత్రాలను సేకరించాలి. ఇందుకుగల కారణాలను వివరించారు. కార్నియా సంబంధిత అంధత్వంతో బాధపడుతున్న వారికి దానల కార్నియాను మార్పిడి చేయడం ద్వారా దృష్టిని పునరుద్ధరించే అవకాశం ఉంటుందని వివరించారు. జిల్లాలో రెడ్‌క్రాస్ అధ్యక్షులతో నేత్ర సేకరణ కేంద్రం పనిచేస్తోందని తెలిపారు. కామర్స్ లెక్చరర్ పి.వెంకటరమణ మాట్లాడుతూ విద్యార్థుల నేత్రదానంపై అవగాహన పెంచుకుని, గ్రామీణ ప్రాంతాల్లోనూ విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో నేత్రదాన ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, ప్రైజ్‌లియన్ వి.నరసింహంలు, విద్యార్థులు పాల్గొన్నారు.

అంబుగాంలో

తెలుగుభాషా.. క్రీడా దినోత్సవం

మందస, ఆగస్టు 29(దర్పణ్): అంబుగాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవం, క్రీడా దినోత్సవం శనివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ తెలుగు భాషా ప్రవ్యము, క్రీడా దినోత్సవం ప్రాధాన్యత వివరించారు. భాషా, వ్యాయామ ఉపాధ్యాయులు కె.ధర్మరాజు, జి.జేకేశ్వరరావు, ప్రధానోపాధ్యాయులు ఏ.సీతమ్మ, సీనియర్ ఉపాధ్యాయుడు సెపురి కోదంరాం, గతిక ఉపాధ్యాయుడు పెద్దింటి భాస్కరరావు, బయాలకి ఉపాధ్యాయుడు దీనబంధు, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు కిరిట్ కుమార్, ఆంగ్ల ఉపాధ్యాయురాల మాలశీలత, హిందీ ఉపాధ్యాయురాల ప్రమీల పాల్గొన్నారు.



జంగిల్ క్లియరెన్స్ చేపట్టండి

- అధికారులను కోరిన

మాజీ ఎమ్మెల్యే కలమట

కొత్తూరు, ఆగస్టు 29 (దర్పణ్): రహదారుల ఇరువైపుల పెరిగిన పిచ్చి మొక్కలు, పొదలు ప్రయాణికుల భద్రతకు ముప్పుగా మారుతున్నాయని, తక్షణమే జంగిల్ క్లియరెన్స్ పనులు చేపట్టాలని మాజీ ఎమ్మెల్యే కలమట అధికారులను కోరారు. పాతపట్నం నియోజకవర్గ పరిధిలోని పాతపట్నం, మెళియావట్టి, లక్ష్మీనర్సుపేట, హీరమండలం, కొత్తూరు మండలాల పరిషత్ అభివృద్ధి అధికారులు (ఎంపీడీవోలు), ఏవోలు ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. నియోజకవర్గ పరిధిలోని మెయిన్ రోడ్లు, రూరల్ రోడ్లకు ఇరువైపుల పెద్దఎత్తున పిచ్చి మొక్కలు, పొదలు పెరిగిపోవడంతో ఎదురుగా వచ్చే వాహనాలు వాహనదారులకు, ప్రయాణికులకు స్పష్టంగా కనిపించని పరిస్థితి నెలకొందని కలమట దృష్టికి తీసుకొచ్చారు. ఇప్పటికే పలు ప్రమాదాల ముప్పు మరింత పెరుగుతోందన్నారు. ఇప్పటికే పలు ప్రాంతాల్లో రహదారుల ఇరువైపుల జంగిల్ క్లియరెన్స్ తక్షణమే చేపట్టాలని ప్రమాదాల నివారణకు ప్రయత్నం చేయాలని అధికారులు గుర్తుచేశారు. ప్రజల ప్రాణ భద్రతకు ప్రాధాన్యతనిస్తూ ఇకపై ఎలాంటి ప్రమాదాలకు అవకాశం లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ఈ సమీక్షలో వివిధ రహదారి పథకం కింద మెంటెనెన్స్ జంగిల్ క్లియరెన్స్ పనులను చేపట్టాలని అధికారులకు సూచించారు. రహదారుల ఇరువైపుల పెరిగిన పిచ్చి మొక్కలు, పొదలను పూర్తిస్థాయిలో తొలగించి వాహనదారులకు ఎదురుగా వచ్చే వాహనాలు స్పష్టంగా కనిపించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రధాన రహదారులతో పాటు గ్రామీణ రహదారులపై కూడా ప్రత్యేకంగా పరిశీలన చేపట్టి అవసరమైన ప్రాంతాల్లో జంగిల్ క్లియరెన్స్ పనులు వేగవంతం చేయాలని కలమట సూచించారు. ప్రజలకు సురక్షితమైన, సౌకర్యవంతమైన రహణ కల్పించడమే లక్ష్యంగా అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.

ఓటరు అనుమతి లేకుండా
పోలింగ్ బూత్‌ల మార్పుపై నిరసన

- హరికృష్ణంపేట పోలింగ్ బూత్‌లు 35, 36 తరలింపుపై అభ్యంతరం

- ఎమ్మెల్యే చెప్పడంతోనే బూత్‌లను మార్చారంటూ కృష్ణచైతన్య ఆరోపణ

- పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని ఈఆర్ జయదేవి హామీ

పర్వతపేట, ఆగస్టు 29 (దర్పణ్): ఓటర్ల అనుమతి లేకుండా పోలింగ్ బూత్‌లను మార్చడం ఏమిటని వైసీపీ నేత ధర్మాన కృష్ణచైతన్య ప్రశ్నించారు. ఓటర్లకు అందుబాటులో ఉన్న పోలింగ్ కేంద్రాలను వారి అభిప్రాయం తీసుకోకుండా ఇతర ప్రాంతాలకు మార్చరం సరికాదని ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. నరసన్నపేట తహశీల్దార్ కార్యాలయంలో ఈఆర్ జయదేవి నిర్వహించిన సమావేశంలో ఈ అంశంపై ధర్మాన కృష్ణచైతన్య నిరసన తెలిపారు. జలుమూరు మండలం హరికృష్ణంపేటకు సంబంధించిన పోలింగ్ బూత్ నంబర్లు 35, 36లను దరివాడ పంచాయతీలో కలపడం పట్ల ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. స్థానిక ఓటర్ల సౌకర్యం, వారి ప్రయాణ ఇబ్బందులను పరిగణనలోకి తీసుకోకుండా ఈ నిర్ణయం తీసుకోవడం సమంజసం కాదన్నారు. పోలింగ్ బూత్‌ల మార్పు వల్ల హరికృష్ణంపేటకు చెందిన ఓటర్లు ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. ఓటర్ల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుని ప్రజలకు అందుబాటులో ఉండేలా పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరారు. స్థానిక ఎమ్మెల్యే సూచనల మేరకే ఈ మార్పులు జరిగాయని ఆయన ఆరోపించారు. ఈ అంశంపై స్పందించిన ఈఆర్ జయదేవి, పోలింగ్ బూత్‌ల మార్పునకు సంబంధించిన అంశాన్ని పరిశీలించి నిబంధనలకు అనుగుణంగా తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

వెలుగు సిబ్బంది ప్రాణాళికాబద్ధంగా పని చేయాలి

మందస, ఆగస్టు 29(దర్పణ్): వెలుగు సిబ్బంది ప్రాణాళికాబద్ధంగా పనిచేయాలని వెలుగు గ్రామీణాభివృద్ధి సంస్థ ఆసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ పైడి కూర్మారావు అన్నారు. మందరలో శనివారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రతీ రోజూ క్లస్టర్ కోఆర్డినేటర్లు అర్ఫాన్స్ టూర్ ప్రోగ్రాం ప్రకారం గ్రామాలలో నిత్యం సంఘాలలో సమావేశాలు నిర్వహించాలని, ప్రస్తుత నిర్వహణ మెరుగు పరచడం కోసం గ్రామాలలో శక్తుల ఇచ్చి బుక్ కీపింగ్ జరిగేటట్లు బాధ్యత వహించాలని తెలిపారు. ప్రభుత్వం విత్తనాలి ల ద్వారా ఉన్న ఎంటర్ ప్రైజర్లకు అదనపు పెట్టుబడి కోసం రుణ సౌకర్యం కల్పిస్తున్నట్లు వివరించారు. ప్రతీ గ్రామ సంఘంలో కూడా కనీసం ఈ ఏదారిలో 15మందికి ఎంటర్ ప్రైనర్లుగా తయారు చేసే బాధ్యతను సంబంధిత క్లస్టర్ కోఆర్డినేటర్లు తీసుకొని మీ లాగిన్‌లో సభ్యురాలు యూనిట్ ఫాలోఅప్/టీడిపిలు అప్డేట్ చేయాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో క్లస్టర్ కోఆర్డినేటర్లు, అకౌంటెంట్స్ కళ్యాణి, భాగ్యలక్ష్మి, బీగల్ కోఆర్డినేటర్ తారక మోహన్, రేవా ఎంట్రీ ఆపరేటర్ రాజారావు తదితరులు పాల్గొన్నారు.

క్రీడా విజేతలకు ఘన సత్కారం

- ధ్యాన్‌చంద్ జయంతి సందర్భంగా

విద్యార్థులకు మెడల్స్, బహుమతుల ప్రదానం

పలాస, ఆగస్టు 29 (దర్పణ్): మేజర్ ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకుని పలాస ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ, విద్యార్థులకు మెడల్స్, బహుమతులు శనివారం అందజేశారు. మూరు రోజులుగా నిర్వహించిన 100, 200 మీటర్ల పరుగుపందాలు, షాట్‌పుట్, కబడ్డీ, వాలీబాల్ తదితర పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. క్రీడలతో శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, ఐకమత్యం, క్రీడాస్ఫూర్తి పెంపొందుతాయని కళాశాల ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ పి.మధు తెలిపారు. తొ కార్యక్రమంలో అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

మాతృభాష గొప్పతనాన్ని చాటిన వేడుకలు

- తెలుగు ఉపాధ్యాయులకు ఘన సన్మానం..

- పద్యాలు, కవితలు, నృత్యాలతో అలరించిన విద్యార్థులు

పలాస, ఆగస్టు 29 (దర్పణ్): శ్రీ సత్యసాయి విద్యామందిర్‌లో తెలుగు భాషా దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు ఉపాధ్యాయులు మురళి, సాంబమూర్తి, కిరిట్, సింహాచలం, జగదీశ్వరి, ప్రవీణ, ప్రియాంక, కుమారిలను ఘనంగా సన్మానించారు. విద్యార్థులు నిర్వహించిన తెలుగు పద్యాల పోటీలు, కవితా పఠనం, కళా నృత్యాలు ఆకట్టుకున్నాయి. తెలుగు భాష విశిష్టత, ప్రాధాన్యాన్ని విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ ట్రెజర్ మల్ల రామేశ్వరరావు మాట్లాడుతూ భగవాన్ శ్రీ సత్యసాయి బాబా మాతృభాషకు అత్యంత ప్రాధాన్యమిచ్చారని గుర్తుచేశారు. తన ప్రసంగాలు, రచనలను తెలుగులోనే కొనసాగించేవారని తెలిపారు. మాతృభాషను పరిరక్షించడంలో పాటు భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు హేమ, అనుదీప్, సూర్యతేజ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్‌కి నూతన వాహన సొకర్యం

ఇచ్ఛాపురం, ఆగస్టు 29 (దర్పణ్): కవిటి రామయ్య పుట్టుగ లో ఎమ్మెల్యే ప్రభుత్వ చీఫ్ విప్ బెందాలం అశోక్ క్యాంపు కార్యాలయం ఆవరణలో రాష్ట్ర రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ కొండ శంకర్ రెడ్డి సూతన వాహనం ప్రారంభోత్సవం జరిగింది. రాష్ట్ర బి.సి. రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ కొండా శంకర్ రెడ్డి కొనుగోలు చేసిన సూతన వాహనాన్ని ఇచ్ఛాపురం శాసనసభ్యులు డాక్టర్ బెందాలం అశోక్ బాబు స్వయంగా వాహనాన్ని టెస్ట్ డ్రైవ్ చేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెలుపర యూత్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

జానపద సంబరాల కరపత్రం ఆవిష్కరణ

ఇచ్ఛాపురం, ఆగస్టు 29 (దర్పణ్): కవిటి మండలం శ్రీకాకుళం జిల్లాలో లెలుగు ప్రపంచ జానపద దినోత్సవాలను పురస్కరించుకొని మహిళాభ్యుదయ జానపద కళాకారుల కీర్తిశేషులు స్వర్గీయ జీరు పెంటయ్య రెడ్డి జ్ఞాపకార్థం ఆల్ లెలుగు లో 4,5,6 తేదీ లలో మహతి సాంస్కృతిక కళ సేవా సంస్థ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరుపబడునని నిర్వాహకులు తెలిపారు.ఈ మేరకు కరపత్రం ఆవిష్కరించారు ఈ కార్యక్రమం లో మహతి సాంస్కృతిక కళాసేవా సంస్థ కార్యవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు సనీరయు యువజన సంఘం సభ్యులు, మహిళ కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

ప్రమాదం కాదు..

రాజకీయ కుట్ర

- రెడ్‌బుక్ పాలనకు ఇదే నిదర్శనం:
- జగనన్న ఇచ్చిన పెద్ద కుటుంబమే కొండంత అండ
- అక్రమ కేసులతో భయపెట్టలేరు
- ప్రజా పోరాటం ఆపను
- మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు

పలస, ఆగస్టు 29 (వార్త): తనపై నమోదైన కేసు రాజకీయ కక్షతో పెట్టిన అక్రమ కేసు అని మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ నేత డాక్టర్. సీదిరి అప్పలరాజు ధ్వజమెత్తారు. ప్రజా సమస్యలపై (వార్తిస్తున్న తన గొంతును అణచివేయడానికి అధికారాన్ని అడ్డుపెట్టుకుని కేసులు, అరెస్టులకు పాల్పడ్డారని మండిపడ్డారు. శనివారం పలాసలోని తన నివాసం వద్ద నిర్వహించిన ఆత్మీయ కృతజ్ఞత సభలో ఆయన మాట్లాడారు.

గత నెలలో జరిగిన సాధారణ రోడ్డు ప్రమాదాన్ని కావలనే హత్య కేసుగా మార్చి, తనతో పాటు తన కుమారుడిని అక్రమంగా నిర్బంధించారని ఆరోపించారు. లేని సెక్షన్లు జోడించి కేసులు నమోదు చేయడం కూటమి ప్రభుత్వ కక్షపూరిత వైఖరికి నిదర్శనమన్నారు. వైఎస్సార్‌సీపీ తరపున ప్రజా సమస్యలపై గళమెత్తడం ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తున్నందుకే తనను లక్ష్యంగా చేసుకున్నారని ఆరోపించారు. రాజకీయంగా ఎదుర్కోలేక కేసుల పేరుతో భయపెట్టాలని చూస్తున్నారని, తాను ఎట్టి పరిస్థితుల్లోనూ మెడిక్కి తగ్గేదేలేదని స్పష్టం చేశారు. ఆధారాలు చూపితే తప్పుడు కేసులు ఎన్నుడు పెట్టలేదని, తాను మంత్రిగా పనిచేసిన సమయంలో ఎలాంటి అవినీతికి పాల్పడలేదని అప్పలరాజు అన్నారు. తనపై వేసిన అరోపణలను నిరూపించే ఆధారాలు చూపకపోవడం చివరకు తప్పుడు కేసులో ఇరికించారని విమర్శించారు. అధికారం అడ్డుపెట్టుకుని కేసులు పెట్టగలరు. అరెస్టులు చేయగలరు. కానీ తాను అధికారంలో ఉన్న సమయంలో తప్పు చేసినని నిరూపించ లేరని సవాల్ చేశారు. ప్రజా సేవలోనే కొనసాగుతానని స్పష్టం చేశారు. జగనన్న రాక మరువలేనిదని, తన అరెస్టు విషయం తెలిసిన వెంటనే వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఫోన్‌లో పరామర్శించడం తన జీవితంలో మరచిపోలేని అనుభూతి అని చెప్పారు. జగనన్న భుజం తట్టి ధైర్యం చెప్పిన క్షణం తనకు, తన కుటుంబానికి కొండంత బలాన్నిచ్చిందన్నారు. ఆయన రాకతో ఉత్తరాంధ్రలో పార్టీ శ్రేణులలో కొత్త ఉత్సాహం వచ్చిందని తెలిపారు. తనకు ఇంత పెద్ద కుటుంబాన్ని అందను ఇచ్చిన జగనన్నామనరెడ్డికి జీవితాంతం రుణపడి ఉంటానని చెప్పారు.

పార్టీ శ్రేణులకు కృతజ్ఞతలు

తాను జైలులో ఉన్న సమయంలో బెదిరింపులకు, భయాలకు లొంగకుండా పార్టీ జెండాను పోరిన పలాస నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తన కుటుంబానికి అండగా నిలిచి ప్రతిరోజూ పలకరించిన మహిళా నాయకురాళ్లను అభినందించారు.

తన అరెస్టును ఖండిస్తూ జిల్లా వ్యాప్తంగా నిరసనలు చేపట్టిన పార్టీ శ్రేణులకు ధన్యవాదాలు తెలిపారు. జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్, మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు, నియోజకవర్గాల సమన్వయకర్తలు, రాష్ట్ర, జిల్లా, మండల నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులోనూ ఇదే ఐక్యతతో ప్రజా సమస్యలపై పోరాడాలని, ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలలోకి తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు ఎన్ని ధనుంజయరావు, వైఎస్సార్‌సీపీ నేత సనపమంతు వెంకటరావు దొర, జడ్పీ వైస్ చైర్‌పర్సన్ ప్రతిభా పాలిన శ్రావణి శ్రీనివాస్ యాదవ్, పలాస ఎంపీపీ ప్రతిభా ఉగపాపు కృష్ణ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షుడు పైల చిట్టిబాబు, పలాస పట్టణ అధ్యక్షుడు కిష్ణ గోపి, వ్యవసాయకార్మిక సంఘం ఎంపీపీ ప్రతిభా ఉద్దరపల్లి ఉదయ్‌కుమార్, మందర మండల నేతలు అందాల శేషగిరిరావు, సార్ర రిట్టిశ్వరరావు, జిల్లా యువజన ప్రధాన కార్యదర్శి మరియ రామకృష్ణ, మండల యువజన అధ్యక్షుడు సీనపతి కిషోర్ తదితరులు పాల్గొన్నారు. మహిళా నాయకురాళ్లు, మాజీ కౌన్సిలర్లు, పలాస నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

తెలుగు భాషా దినోత్సవం

ఇచ్ఛాపురం, ఆగస్టు 29 (వార్త): ఇచ్ఛాపురంలోని ఙ్ఞానభారతి పాఠశాలలో పాఠశాల కార్యదర్శి ముఖ్య కార్యనిర్వాహణాధికారి జోసెఫ్‌ఖాన్ ఆధ్వర్యంలో జాతీయ తెలుగు భాషా దినోత్సవాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలకి ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారి 2 ఎస్ పిత్తన్నాథం, ప్రముఖ విలంరీ క్రీడాకారుడు పల్లంటి మధుసూర్య హాజరయ్యారు. మేజర్ ధ్యాన్‌చంద్ చిత్రపటానికి, గిడుగు రామ్మూర్తి పంతులు చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహక ట్రస్టీ వజ్రపు రమణమూర్తి, ప్రిన్సిపాల్ బి పంచా, ప్రధాన ఉపాధ్యాయురాలు రోహిణి సుల్తానా, అదనపు పరిపాలన అధికారి సయ్యద్ సుల్తానా, మేనేజర్ ప్రమోద్ కుమార్, ట్రాన్స్‌పోర్ట్ మేనేజర్ అబీమ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వ మెగ్ కళాశాల ఘనంగా తెలుగు భాషా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ బి.కిష్ణ మాట్లాడుతూ గిడుగు రామ్మూర్తి పంతులు తెలుగుకు చేసిన సేవలను కొనియాడారు. తెలుగు భాష ప్రాముఖ్యతను వైస్ ప్రిన్సిపాల్ రామకృష్ణ వివరించారు. ఈ కార్యక్రమంలో దుర్గారావు, శివకుమార్, రాధ, శేషగిరి, తత్కర్తరావు, లోకేష్ తదితరులు పాల్గొన్నారు. సృష్టధారణ స్కూల్ లో చాట్ల తులసిదాస్ రెడ్డి ఆధ్వర్యంలో మాతృ భాషా దినోత్సవం జరిపారు.

మధ్యాహ్న భోజన పథకాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన ఎంఈవో

- మదపాం జడ్పీ పాఠశాలలో వంట తయారీ పరిశీలన
- మెనూ ప్రకారమే విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఆదేశం
- లోటుపాట్లు కనిపిస్తే చర్యలు తప్పవని హెచ్చరిక

సరవ్వపేట, ఆగస్టు 29 (వార్త): సరవ్వపేట మండలం మదపాం జడ్పీ పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని మండల విద్యాశాఖాధికారి (ఎంఈవో) ఉప్పాడ తాంతాయ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భారతీశ్రీ కలిసి వంటశాలను పరిశీలించి, విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యత, తయారీ విధానంపై ఆరా తీశారు. విద్యార్థుల కోసం సిద్ధం చేస్తున్న వంటశాలను పరిశీలించిన ఆయన, నిర్ణీత మెనూ ప్రకారమే భోజనం తయారు చేసి అందించాలని వంట ఏజెన్సీ సభ్యులకు సూచన చేశారు. పరిశుభ్రత నిర్వహించడం తప్పనిసరిగా పాటించాలని, విద్యార్థులకు నాణ్యమైన, పరిమాణమైన ఆహారం అందించడంలో నిర్లక్ష్యం వహించరాదని సూచించారు. మధ్యాహ్న భోజనం తయారీలో పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని, వంట సామగ్రి, నిల్వలు, వంటశాల నిర్వహణలో జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. మెనూ అమలు, ఆహార నాణ్యత విషయంలో ఎటువంటి లోటుపాట్లు ఉన్నా సంబంధిత వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సందర్భంగా పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలు తీరుపై ఎంఈవో సంతృప్తి వ్యక్తం చేస్తూ, విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని నాణ్యతా ప్రమాణాల విషయంలో ఎలాంటి రాజీ ఉండరాదని పేర్కొన్నారు.

కొత్తపల్లి జడ్పీహెచ్ఎస్‌లో
ఘనంగా తెలుగు భాష, క్రీడా దినోత్సవం

మంచిర్యాల, ఆగస్టు 29(వార్త): మంచిర్యాల జిల్లా కొత్తపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు భాష, జాతీయ క్రీడా దినోత్సవాన్ని ప్రధానోపాధ్యాయురాలు కాన వేణుగోపాల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా గిడుగు రామ్మూర్తి పంతులు, మేజర్ ధ్యాన్ చంద్ చిత్రపటాలకు పూలమాలలతో నళ్కరించి, వారు అయా రంగాల్లో చేసిన సేవలను ఉపాధ్యాయులు విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం తెలుగు ఉపాధ్యాయుడు అనల అప్పారావు, వ్యాయామ ఉపాధ్యాయుడు గరుగుబల్లి దిగ్విజ్ఞకుమార ఘనంగా నన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు తెలుగు భాషపై నంబంధించి వ్యాసరచన, వక్తృత్వ పోటీలు, క్రీడా విభాగానికి నంబంధించి కొన్ని ఆటల పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు జి.జానకమ్మ, ఎం.లక్ష్మణ రావు, జి.నూర్యనారాయణ, ఎం.దామోదరం, జి.గోపాలకృష్ణ, పి.ఆశలి, ఇతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై పోరాటం.. అభివృద్ధే ధ్యేయం

- పలాసలో మౌలిక వసతులపై సామాజిక కార్యకర్త మన్యాల శ్రీనివాస్ యాదవ్ ప్రత్యేక దృష్టి
- పేదలకు చేయూత..
- విద్య, వైద్యం, తాగునీరు సేవా కార్యక్రమాలు

పలస, ఆగస్టు 29 (వార్త): ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి తనవంతు కృషి చేయడమే లక్ష్యంగా సామాజిక కార్యకర్త మన్యాల శ్రీనివాస్ యాదవ్ ముందుకు సాగుతున్నారు. పలస మున్సిపాలిటీ పరిధిలో మౌలిక వసతుల సమస్యపై దృష్టి సారిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటూ వ్యక్తులు తెలిపారు. సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు అవసరమైన సందర్భాల్లో ప్రత్యక్షంగా సహకారం అందిస్తున్నట్లు తెలిపారు.

సమస్య ఎక్కడుంటే.. అక్కడే సేవ చేస్తూ

పలాసలోని పారిశుద్ధ్యం, ఆగునీరు, రహదారులు, డ్రైనేజ్, వీధి దీపాలు, చెత్త నిర్వహణ వంటి సమస్యలపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తున్నట్లు శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. ప్రజల నుంచి సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి అధికారి లతో మాట్లాడుతున్నట్లు చెప్పారు.

పేద కుటుంబాలకు అండగా ఉంటూ

ఆర్థిక ఇబ్బందులతో నతమతమవుతున్న పేద కుటుంబాలను గుర్తించి నిత్యావసర సరుకులు, ఇతర అవసరాల్లో తనవంతు సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. కష్టాల్లో ఉన్న కుటుంబాలకు తక్షణ నహాయం అందించడంతో పాటు వారి సమస్యలను తెలుసుకుంటున్నట్లు తెలిపారు.

విద్య, వైద్యానికి ప్రాధాన్యం ఇస్తూ ఆర్థిక పరిస్థితుల కారణంగా విద్యకు దూరమవుతున్న విద్యార్థులకు అవసరమైన సహకారం అందించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఆరోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్న పేదలకు వీలైనంత మేర వైద్య సహాయం అందిస్తున్నట్లు వెల్లడించారు.

మౌలిక వసతులపై ప్రశ్న

పలస మున్సిపాలిటీ పరిధిలో రోడ్లు, డ్రైనేజ్, తాగునీరు, పారిశుద్ధ్యం వంటి సమస్యలు కొనసాగితే వాటి పరిష్కారానికి బాధ్యత వహించే ప్రశ్న ప్రజల్లో తలెత్తుతోందన్నారు. ప్రజల నుంచి ముఖ్యంగా వినతులు (వార్తిస్తున్న సందర్భంలో మౌలిక వసతుల కల్పనపై మరింత దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు.

భవనాలు కాదు..

బతుకుల్లో మార్పే వస్తేనే అభివృద్ధి

అభివృద్ధిని కేవలం భవనాలు, రహదారుల నిర్మాణంతో కొంచలేమని శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు. ప్రతి కుటుంబానికి స్వచ్ఛమైన తాగునీరు, పరిశుభ్రమైన వాతావరణం, విద్య, వైద్యం, సురక్షిత రహదారులు అందు బాటులోకి వచ్చినప్పుడే సమగ్ర అభివృద్ధి సాధ్యమున్నారు.

ప్రజలతో కలిసి.. పలస అభివృద్ధి కోసం నిరంతరం పనిచేస్తానని, ప్రజల సమస్యలను తెలుసుకుని, వారి నూచనలు స్వీకరించి, సమష్టి భాగస్వామ్యంతో పలస అభివృద్ధికి కృషి చేయాలన్నదే తన లక్ష్యమని తెలిపారు. "నేవే నా లక్ష్యం.. ప్రజల అభ్యున్నతే నా బలం" అనే నినాదంతో సామాజిక సేవా కార్యక్ర మాలను కొనసాగిస్తానని శ్రీనివాస్ యాదవ్ వెల్లడించారు.

స్కూల్ కాంప్లెక్స్‌లను
సద్వినియోగం చేసుకోవాలి

- విద్యాబోధనలో
- నూతన మెలకువలు నేర్చుకోవాలి
- ఉపాధ్యాయులకు సూచన
- కరవంజ జెడ్పీ ఉన్నత పాఠశాలలో స్కూల్ కాంప్లెక్స్ పరిశీలన
- ఉపాధ్యాయుల వృత్తి నైపుణ్యాభివృద్ధికి దోహదమన్న ఎంఈవో

జలమూరు, ఆగస్టు 29 (వార్త): వివిధ సబ్జెక్టులపై నిర్వహిస్తున్న స్కూల్ కాంప్లెక్స్‌లను ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకుని విద్యాభివృద్ధిలో తమ నైపుణ్యాలను మరింత మెరుగపరచుకోవాలని జలమూరు మండల విద్యాశాఖాధికారి బమ్మిడి మాధవరావు సూచించారు. మండలంలోని కరవంజ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహిస్తున్న స్కూల్ కాంప్లెక్స్ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులతో మాట్లాడుతూ వివిధ సబ్జెక్టులకు సంబంధించిన బోధన పద్ధతులు, విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే విధంగా పాఠ్యాంశాలను బోధించే అంశాలపై స్కూల్ కాంప్లెక్స్‌లలో చర్చించుకోవడం ద్వారా ఉపాధ్యాయులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని తెలిపారు. మారుతున్న విద్యా విధానాలకు అనుగుణంగా స్కూల్ బోధనా పద్ధతులు, వినూత్న విధానాలను తెలుసుకోవడంతో పాటు తోటి ఉపాధ్యాయుల అనుభవాలను పంచుకునేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాన్ని పెంపొందించేందుకు ఉపాధ్యాయులకు నిరంతరం కొత్త విషయాలను నేర్చుకోవాలని సూచించారు. స్కూల్ కాంప్లెక్స్ సమావేశాల్లో జరిగే చర్చలు, శిక్షణ కార్యక్రమాలు విద్యాబోధనలో మరిన్ని మెలకువలు తెలుసుకునేందుకు దోహదపడతాయని ఎంఈవో తెలిపారు. ప్రతి ఉపాధ్యాయుడు ఈ అవకాశాలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుని బోధన నాణ్యతను పెంచేందుకు కృషి చేయాలని కోరారు.

వీవీఆర్ పురంలో చైన్ స్నాచింగ్
మహిళ మెడలో బంగారు చైన్ లాక్కెళ్లిన దుండగులు

మంచిర్యాల, ఆగస్టు 29(వార్త): మందర మండలంలోని విశ్వకవిపురం పంచాయతీలో గల వెంకటవరదరాజపురం గ్రామంలో మైన్ స్టాలింగ్ ఘటన కలకలం రేపింది. గ్రామానికి చెందిన వృద్ధ రమని రెండు చేతుల్లో పాలు క్యాష్‌తో గ్రామ శివారులో నడుచుకుంటూ వెళ్తుండగా, ద్విచక్రవాహనం వచ్చిన ఇద్దరు దుండగులు ఆమె మెడలోని బంగారు చైన్‌ను లాక్కొన్నారు. బైక్ ను ఓ యువకుడు నడుపుతుండగా, మెనక కూర్చున్న మహిళ రమని మెడలో ఉన్న బంగారు పుస్తెల తాడును తెంచేందుకు ప్రయత్నించింది. ఈ క్రమంలో పుస్తెలు అక్కడే ఉండిపోయాయి, నమారు రెండు తులాల బంగారు చైన్ ను దుండగులు అపహరించి పైచే వైపు పారిపోయారు. ఈ ఘటనపై మందర పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

పంచాయతీ నిర్లక్ష్యంతో
మురికి కాలువ మాయం

సోంపేట, ఆగస్టు 29 (వార్త): బారువ మేజర్ పంచాయతీలో అధికారుల నిర్లక్ష్యం వలన ప్రధాన మురికి కాలువ మాయమైన పరిస్థితి నెలకొంది. దాట్ల బజారు నుంచి పైకికెళ్తున్న గుడి వరకు మురికి నీరు ప్రవహించే ప్రధాన కాలువలో వివరీతమైన చెత్త పెరిగి మురికి నీరు ప్రవహించే పరిస్థితి లేకుండా తయారైంది. ఈ నమస్యను పలుమార్లు పంచాయతీ అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని స్థానిక మహిళ పరమళ్ మాజీ పంచాయతీరాజ్ రాజేష్ ఖన్నా నార్ల వీలేకరి వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. దీనివల్ల మురికి నీరు వివరీతంగా పేరుకుపోయి దుర్నానకతో పాటు దోమల రాజ్యమేలుతున్నాయని అందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కాలువను బాగు చేయించాలని కోరారు.

కవి, రచయిత, హెచ్ఎం
మార్పునకు ఘనంగా సన్మానం

మంచిర్యాల, ఆగస్టు 29(వార్త): కవి, రచయిత, హెచ్ఎం మార్పు జగన్నాహనరావును ఘనంగా నన్మానించారు. తెలుగభాషా దినోత్సవం, జాతీయ క్రీడాదినోత్సవం మందర మండలంలోని అంబగాం పంచాయతీలో గల లిబనిం మందర పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో జరిగాయి. ఈ నందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, అంగన్ వాడీ కార్యకర్త మాచిడి కృష్ణవేణి, సార గీతాంజలి, పాఠశాల విద్యార్థిని, విద్యార్థుల ఘనంగా దుశ్శాలువాతో నన్మానించారు. ఫలాలు, పెన్ను బహుమతిగా ఇచ్చి నత్కరించారు. ప్రధానోపాధ్యాయినిగా జగన్నాహనరావు అందిస్తున్న నేవలను వక్తలు కొనియాడారు. అదేవిధంగా తెలుగు భాషా పండితునిగా ఆయన నేర్వును నేవలను కూడా ప్రశంసించారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు కూడా పాల్గొన్నారు.

సామాన్యుడి నెత్తిన ధరల భారం
నిత్యావసరాల ధరల పెరుగుదలపై

వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు గోపీ శిష్ట ధ్వజం

పలస, ఆగస్టు 29 (వార్త): ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్నంటుతున్నాయని వైఎస్సార్‌సీపీ పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ పట్టణ అధ్యక్షుడు గోపీ శిష్ట విమర్శించారు. ధరల పెరుగుదలతో సామాన్య, పేద, దిగువ మధ్యతరగతి కుటుంబాలపై తీవ్ర ఆర్థిక భారం పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. బియ్యం, కంది పప్పు, మినపప్పు, పంచదార, వంట నూనెలు, టమోటాలతో పాటు పెట్రోల్ ధరలు కూడా భారీగా పెరిగాయని తెలిపారు. ప్రస్తుతం పందార కిలో రూ.75, నన్నబియ్యం ఆయిల్ లీటరు రూ.195, బియ్యం కిలో రూ.70, కంది పప్పు రూ.180, మినపప్పు రూ.160, టమోటాలు కిలో రూ.60, పెట్రోల్ లీటరు రూ.117, వేరుశనగ నూనె రూ.220, పామాయిల్ రూ.155 వరకు ఉన్నాయని ఆయన వెల్లడించారు. ధరల పెరుగుదలతో కుటుంబ బడ్జెట్ తారుమారవుతున్నాయని గోపీ శిష్ట అన్నారు. నెలవారీ ఆదాయంలో ఎలాంటి పెరుగుదల లేకపోయినా నిత్యావసరాల ధరలు పెరగడంతో కుటుంబాలపై నెలకు రూ.8 వేల నుంచి రూ.10 వేల వరకు అదనపు భారం పడుతోందని తెలిపారు. రోజు కూలీలు, చిరుద్యోగులు, దిగువ మధ్యతరగతి కుటుంబాలు ధరల భారాన్ని తట్టుకోలేక ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. నిత్యావసరాల ధరలను నియంత్రించేందుకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. ధరల పెరుగుదలపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొందన్నారు. ప్రభుత్వం వెంటనే మార్కెట్ ధరలను నియంత్రించి పేద, మధ్యతరగతి ప్రజలకు ఉపశమనం కల్పించాలని డిమాండ్ చేశారు. "ఏమి కొనేటట్లు లేదు.. ఏమి తినేటట్లు లేదు. ధరల పెల్లుకు సామాన్యుడి జీవనం భారంగా మారింది. పెరుగుతున్న నిత్యావసరాల ధరలను ప్రభుత్వం అదుపు చేయకపోతే పేద, మధ్యతరగతి ప్రజల పరిస్థితి ఏమిటి?" అని గోపీ శిష్ట ప్రశ్నించారు.

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

ప్రతికూల వాతావరణ పరిస్థితులను అధిగమించాలి

- తీర ప్రాంతంలో వాతావరణ మార్పులపై అవగాహన ఉండాలి
- సహజ వనరులను కాపాడుకోవాలి
- డీసీఏ జిల్లా సమన్వయ సహాయకురాలు డాక్టర్ సునీత
- డీఆర్ డీఏ ఏపీఎం గొడబ ప్రసాదరావు

మందస/నరసన్నపేట/పాతపట్నం, ఆగస్టు 29(వార్త): ప్రతికూల వాతావరణ పరిస్థితులను అధిగమించేలా తీర ప్రాంత ప్రజలు అవగాహన కలిగి ఉండాలని డీసీఏ జిల్లా సమన్వయ సహాయకురాలు డాక్టర్ సునీత రుంజాల, డీఆర్ డీఏ ఏపీఎం గొడబ ప్రసాదరావు అన్నారు. పశ్చిమకాత్తూరు మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో డీఆర్ డీఏ ఏపీఎం గొడబ ప్రసాదరావు ఆధ్వర్యంలో తీర ప్రాంతవాసులో ప్రతికూల వాతావరణ పరిస్థితులను అధిగమించే సామర్థ్యాన్ని పెంపొందించటం--వాతావరణ మార్పులు, పర్యావరణ పరిరక్షణపై శిక్షణా కార్యక్రమం జరిగింది. తీర ప్రాంతవాసుల్లో ప్రతికూల వాతావరణ పరిస్థితులను అధిగమించే సామర్థ్యాన్ని పెంపొందించటం, ప్రాణాక్షే ఆధ్వర్యంలో వాతావరణ మార్పులు, పర్యావరణ పరిరక్షణ, మహిళా సాధికారత, పోషకాహారం, ప్రత్యామ్నాయ జీవనోపాధులపై అవగాహన--శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ సునీత రుంజాల మాట్లాడుతూ ప్రాణాక్షే ఛత్రాలు, వాతావరణ మార్పుల ప్రభావాలను ఎదుర్కొనేందుకు సమాజంలో అవసరమైన చర్యలు, ముఖ్యంగా సీడ్ సాగు, మడ్ క్రాబ్(పీత) పెంపకం /ఫ్యాటెనింగ్, అలంకార చేపల ప్రణాళికలు, అనుకూల వ్యవసాయ పద్ధతులను అమలు ప్రసాదరావు,ఫ్ షీట్ ఏపీఎం ధనలక్ష్మి, అధ్యక్షురాలు సుజాత, సీసీలు, వీఓఏలు, సవీవో, ఐసీడీఎస్ సూపర్వైజర్లు, పార్వతి మాట్లాడుతూ లింగ సమానత్వం, పోషకాహారం మహిళా రైతులు, సువ్వలరేవు, పశ్చిమకాత్తూరు, అంతాలు, సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర, సమాన హక్కుంపేట, మందిపల్లిపేట, కంటాలరాయుడుపేట తదితర గ్రామాల నుండి మహిళా రైతులు పాల్గొన్నారు. శిక్షణ ద్వారా వాతావరణ మార్పులు, పర్యావరణ పరిరక్షణ, మహిళా సాధికారత, పోషకాహారం, స్థిరమైన జీవనోపాధుల మధ్య సంబంధాలపై మహిళలకు సమగ్ర అవగాహన కల్పించబడింది. కార్యక్రమం మహిళలను ప్రత్యామ్నాయ వాతావరణ అనుకూల జీవనోపాధుల వైపు ప్రోత్సహిస్తూ, వాతావరణ పరిరక్షణకు, ఆర్థికంగా బలమైన గ్రామీణ కార్యక్రమంలో ఎంఏఓ, రమేష్ నాయుడు, డీఏం సమాజాల నిర్మాణానికి దోహదపడిందని అధికారులు చెప్పారు.

4 నుంచి ఆర్.బెలగాంలో జానపద దినోత్సవాలు

కవిటి, ఆగస్టు 29 (వార్త): సెప్టెంబర్ 4 నుంచి మూడు రోజులపాటు కవిటి మండలం ఆర్. బెలగాం గ్రామంలో మహతి సాంస్కృతిక కళా సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ జానపద దినోత్సవాలను నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ మేరకు బెలగాం గ్రామంలో శనివారం కరపత్ర ఆవిష్కరణ చేయడమైంది. జానపద కళాకారులు స్వర్గీయ జీరు పాపయ్య రెడ్డి జ్ఞాపకార్థం సెప్టెంబర్ 4, 5, 6 తేదీలలో వారీ కళాకృతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సెప్టెంబర్ 4వ తేదీ ఉదయం ఉత్సవాలను ప్రారంభిస్తూ గురువుగారైన తొపాపయ్య రెడ్డి కి గురుపూజోత్సవం నిర్వహించి అనంతరం తిరుపతి కార్యక్రమం నిర్వహించనున్నారు. బెలగాం గ్రామంలో మూడు కోణాల భ్రూంగాల, భక్తులచే తుతీగుప్ప కార్యక్రమం ఘనంగా నిర్వహించనున్నారు. మరుసటి రోజున సంస్థ ఆధ్వర్యంలో వాతావరణ మార్పులు, పర్యావరణ పరిరక్షణ, మహిళా సాధికారత, పోషకాహారం, ప్రత్యామ్నాయ జీవనోపాధులపై అనగాహన--శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ సునీత రుంజాల మాట్లాడుతూ ప్రాణాక్షే ఛత్రాలు, వాతావరణ మార్పుల ప్రభావాలను ఎదుర్కొనేందుకు సమాజంలో అవసరమైన చర్యలు, ముఖ్యంగా సీడ్ సాగు, మడ్ క్రాబ్(పీత) పెంపకం /ఫ్యాటెనింగ్, అలంకార చేపల ప్రణాళికలు, అనుకూల వ్యవసాయ పద్ధతులను అమలు ప్రసాదరావు,ఫ్ షీట్ ఏపీఎం ధనలక్ష్మి, అధ్యక్షురాలు సుజాత, సీసీలు, వీఓఏలు, సవీవో, ఐసీడీఎస్ సూపర్వైజర్లు, పార్వతి మాట్లాడుతూ లింగ సమానత్వం, పోషకాహారం మహిళా రైతులు, సువ్వలరేవు, పశ్చిమకాత్తూరు, అంతాలు, సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర, సమాన హక్కుంపేట, మందిపల్లిపేట, కంటాలరాయుడుపేట తదితర గ్రామాల నుండి మహిళా రైతులు పాల్గొన్నారు. శిక్షణ ద్వారా వాతావరణ మార్పులు, పర్యావరణ పరిరక్షణ, మహిళా సాధికారత, పోషకాహారం, స్థిరమైన జీవనోపాధుల మధ్య సంబంధాలపై మహిళలకు సమగ్ర అవగాహన కల్పించబడింది. కార్యక్రమం మహిళలను ప్రత్యామ్నాయ వాతావరణ అనుకూల జీవనోపాధుల వైపు ప్రోత్సహిస్తూ, వాతావరణ పరిరక్షణకు, ఆర్థికంగా బలమైన గ్రామీణ కార్యక్రమంలో ఎంఏఓ, రమేష్ నాయుడు, డీఏం సమాజాల నిర్మాణానికి దోహదపడిందని అధికారులు చెప్పారు.

నేడు మందసలో పెద్దజీయర్ స్వామి తిరునక్షత్రం శ్రీవాసుదేవ ఆలయంలో ప్రత్యేక పూజలు

మందస, ఆగస్టు 29(వార్త): మందస పట్టణంలోని శ్రీవాసుదేవ ఆలయంలో ఈ నెల 30న శ్రీత్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ పెద్ద జీయర్ స్వామి వారి తిరునక్షత్రం నిర్వహించనుండగా ఆదివారం శ్రీవాసుదేవ సేవాసమితి ప్రతినిధులు చెప్పారు. ఆచార్యులు శ్రీవిష్ణు జీయర్ స్వామి గురువర్యులు శ్రీత్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ పెద్ద జీయర్ స్వామి వారి తిరునక్షత్రం తేదీ.30.08.2026(ఆదివారం)న శ్రీవాసుదేవస్వామి ఆలయంలో ఉదయం 7గంటల నుంచి శ్రీవిష్ణు జీయర్ స్వామివారికి ప్రత్యేక అర్చన, ఆరాధన, నివేదనలు జరుగుతాయన్నారు. అవశాం ఉన్న భక్తులందరూ 30న ఉదయం 7గంటలకు వేళకు కావాలి కోరారు.

పిల్లలతో పనులు చేయించవద్దు

- సారవకోటలో దుకాణాలను తనిఖీ చేసిన లేబర్ అధికారి జయరాం
- రిజిస్ట్రేషన్, వస్తువుల తయారీ, గడువు తేదీ పరిశీలన

సారవకోట, ఆగస్టు 29 (వార్త): చిన్నారులను ఎట్టి పరిస్థితుల్లోనూ పనులో వేళ్ళవద్దని లేబర్ అధికారి జయరాం దుకాణ యజమానులకు సూచించారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, పిల్లలు చదువుకునే వయసులో విద్యాభ్యాసం చేయాల్సిందేనని స్పష్టం చేశారు. సారవకోట మండల కేంద్రంలోని పలు షాపులను శనివారం ఆయన పరిశీలించారు. దుకాణాల రిజిస్ట్రేషన్ వివరాలను తనిఖీ చేయడంతో పాటు నిబంధనల ప్రకారం వ్యాపార కార్యకలాపాలు కొనసాగిస్తున్నాయా లేదా అనే అంశాలను పరిశీలించారు. దుకాణాల్లో విక్రయిస్తున్న వివిధ వస్తువులపై తయారీ తేదీ, వినియోగ గడువు తేదీలను పరిశీలించారు. స్థానికంగా తయారవుతున్న ఆహార, ఇతర వస్తువుల నాణ్యతపై కూడా ఆయన ఆరా తీశారు. నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ వినియోగదారులకు సురక్షితమైన వస్తువులను అందించాలని షాపుల యజమానులకు సూచించారు. గడువు ముగిసిన వస్తువులను విక్రయించరాదని, తయారీ, కాలపరిమితి వివరాలను వినియోగదారులకు సులభంగా గుర్తించేలా ఉండాలని తెలిపారు. ఈ సందర్భంగా షాపుల యజమానులకు కార్మిక చట్టాలు, బాల కార్మికుల నియామకంపై పలు సూచనలు చేశారు. దుకాణాల్లో పనిచేసే సిబ్బందికి నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, పిల్లలను ఎటువంటి పనుల్లోనూ వేళ్ళకుండా వారి విద్యాభ్యాసానికి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.

సత్యవరంలో ఘనంగా క్రీడా, తెలుగు భాషా దినోత్సవాలు

- విద్యార్థులకు వక్తృత్వ, వ్యాసరచన పోటీలు నిర్వహణ
- విజేతలకు బహుమతులు
- ఆకట్టుకున్న పెరమిడ్ ప్రదర్శనలు
- ఉపాధ్యాయినులకు విద్యార్థుల, ఉపాధ్యాయిలుల ఘన సన్మానం

నరసన్నపేట, ఆగష్ట 29 (వార్త): సత్యవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం క్రీడా దినోత్సవం, తెలుగు భాషా దినోత్సవాలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తి, తెలుగు భాషపై మక్కువ పెంపొందించే లక్ష్యంతో నిర్వహించిన కార్యక్రమాలు ఆట్టుకున్నాయి. తెలుగు భాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు వక్తృత్వ, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. తెలుగు భాష ప్రాముఖ్యత, మాతృభాష పరిరక్షణ వంటి అంశాలపై విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించారు. వివిధ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు బహుమతులు అందజేసి అభినందించారు. క్రీడా దినోత్సవం సందర్భంగా విద్యార్థులు పలు ఆకర్షణీయమైన పిరమిడ్ ప్రదర్శనలు నిర్వహించారు. విద్యార్థుల సమన్వయం, క్రమశిక్షణ, క్రీడా స్ఫూర్తిని ప్రతిబింబించేలా సాగిన ఈ ప్రదర్శనలు ఉపాధ్యాయులు, విద్యార్థులను ఆకట్టుకున్నాయి. శారీరక దారుఢ్యంతో పాటు క్రీడాస్ఫూర్తిని పెంపొందించుకోవాలని ఉపాధ్యాయులు విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా తెలుగు ఉపాధ్యాయిని సుభాషిని, వ్యాయామ ఉపాధ్యాయులు పి. జ్యోతి రాణిని ఉపాధ్యాయులు, విద్యార్థుల ఘనంగా సన్మానించారు. పాఠశాల విద్యార్థుల అభివృద్ధికి వారు అందిస్తున్న సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు రత్నమాల, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. క్రీడా, విద్యాసంబంధ కార్యక్రమాలతో పాఠశాల ఆవరణలో సందడి నెలకొంది.

విద్యార్థుల సమగ్ర వికాసానికి క్రీడలు దోహదం

- ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ క్రీడా దినోత్సవం
- మేజర్ ధ్యాన్‌చంద్ చిత్రపటానికి నివాళులు
- చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని సూచన

నరసన్నపేట, ఆగష్ట 29 (వార్త): విద్యార్థుల శారీరక, మానసిక వికాసంతో పాటు సమగ్ర వ్యక్తిత్వవికాసానికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయని నరసన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా. పి. లత తెలిపారు. భారత హాకీ దిగ్గజం మేజర్ ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకుని కళాశాలలో శనివారం జాతీయ క్రీడా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మేజర్ ధ్యాన్‌చంద్ చిత్రపటానికి ప్రిన్సిపల్ డా. పి. లత, అధ్యాపకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. భారత హాకీ రంగంలో ధ్యాన్‌చంద్ చేసిన విశిష్ట సేవలను స్మరించుకున్నారు. ఆయన క్రీడా జీవితాన్ని విద్యార్థులు ఆదర్శంగా తీసుకుని క్రమశిక్షణ, పట్టుదలతో తమ లక్ష్యాలను సాధించాలని ప్రిన్సిపల్ సూచించారు. విద్యార్థులు కేవలం విద్యాభ్యాసానికే పరిమితం కాకుండా క్రీడా కార్యక్రమాల్లో కూడా చురుకుగా పాల్గొనాలని పీటీ జోగారావు సూచించారు. క్రీడల ద్వారా ఆరోగ్య పరిరక్షణతో పాటు నాయకత్వ లక్షణాలు, జట్టు స్ఫూర్తి, సమయపాలన, ఆత్మవిశ్వాసం వంటి అనేక సుగుణాలు అభివృద్ధి చెందుతాయని తెలిపారు. కళాశాల స్థాయి నుంచే విద్యార్థుల్లో క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించే కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ప్రతిభావంతులైన క్రీడాకారులను తీర్చిదిద్దవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పంచాయతీ అక్రమాల విచారణపై సందిగ్ధత

- ఆక్రమణలు, అక్రమ నిర్మాణాలపై విచారణకు కమిటీ ఏర్పాటు
- సీఎం కార్యాలయానికి ఫిర్యాదులు వెళ్లడంతో ప్రభుత్వ ఆదేశాలు
- విచారణ మధ్యలో భాస్కర్‌రావు బదిలీతో కొనసాగింపుపై అనుమానాలు

నరసన్నపేట, ఆగష్ట 29 (వార్త): నరసన్నపేట పంచాయతీ పరిధిలో చోటుచేసుకున్నట్లు ఆరోపణలు ఉన్న ఆక్రమణలు, అక్రమ నిర్మాణాలపై విచారణ చేపట్టేందుకు నియమించిన కమిటీ పనితీరుపై ప్రస్తుతం సందిగ్ధత నెలకొంది. ఈ వ్యవహారంపై సీఎం కార్యాలయానికి ఫిర్యాదులు అందడంతో ప్రభుత్వం విచారణకు చర్యలు చేపట్టినట్లు తెలిసింది. ఈ అంశంపై సమగ్ర విచారణ నిర్వహించేందుకు ఏర్పాటైన కమిటీ ఇప్పటికే పలుగురు సభ్యులతో కమిటీని ఏర్పాటు చేశారు. పంచాయతీ పరిధిలోని ఆక్రమణలు, అనుమతి లేని నిర్మాణాలు, వాటికి సంబంధించిన ఇతర అంశాలపై విచారణ జరపాల్సి ఉందని ప్రభుత్వం ఆదేశించినట్లు సమాచారం. ఈ మేరకు గురువారం నుంచి కమిటీ విచారణ ప్రక్రియను ప్రారంభించినట్లు తెలిసింది. అయితే విచారణ ప్రారంభమైన కొద్దిరోజులకే కమిటీ ైరర్మన్‌గా వ్యవహరిస్తున్న జ. ఛాంబర్‌రావు అకస్మాత్తుగా బదిలీ కావడం చర్చనీయాంశంగా మారింది. దీంతో ప్రారంభమైన విచారణను అదే కమిటీ కొనసాగిస్తుందా, లేక కొత్త అధికారిని నియమించి ప్రభుత్వం తదుపరి చర్యలు చేపడుతుందా అనే ప్రశ్నలు స్థానికుల్లో తలెత్తుతున్నాయి. విచారణకు సంబంధించిన పూర్తి వివరాలు, కమిటీ పరిశీలించిన అంశాలు ఇంకా వెలుగులోకి రావాల్సి ఉంది. ఛాంబర్‌రావు బదిలీ అనంతరం విచారణ బాధ్యతను ఎవరికి అప్పగిస్తారు, ఇప్పటికే ప్రారంభమైన ప్రక్రియకు ఎలాంటి అంతరాయం కలుగుతుందనే దానిపై స్పష్టత రావాల్సి ఉంది. పంచాయతీకి సంబంధించిన ఈ వ్యవహారంపై ప్రభుత్వం త్వరలో స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

చదువులు సక్రమం.. సౌకర్యాలు అధ్వానం!

-జాడుపూడి కస్తూరిబా పాఠశాలలో దయనీయ పరిస్థితులు

- శ్యాం ప్రసాద్ రెడ్డి

కంచిలి, ఆగస్టు 29 (వార్త): జాడుపూడి గ్రామంలో గల కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో చదువులు బాగున్నప్పటికీ సమస్యలు అధ్వాన్నంగా ఉన్నాయని ఐద్వాపరం రిజిస్ట్రేషన్ సమన్వయకర్త వైస్ సమన్వయకర్త సాది శ్యాం ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ఆయనతోపాటు రాష్ట్ర బీసీ విభాగం కార్యదర్శి నక్క నరేంద్ర యాదవ్, ఆకి పురుషోత్తం రెడ్డి, గ్రామ పెద్దలు కవిరాం పాఠశాల స్థితిగతులపై యాజమాన్యం అసమతితో పరిశీలన జరిపారు. ఈ సందర్భంగా అనేక అసక్తికరమైన విషయాలు వెలుగులోకి వచ్చాయి. పాఠశాలలో 230 మంది బాలికలు చదువుకుంటున్నారు. మొత్తం 40 టాయిలెట్స్ కు గాను కేవలం 10 మాత్రమే ఉపయోగంలో ఉన్నాయి. టాయిలెట్స్ నుండి ముసికి నీరు విద్యార్థుల విశ్రాంతి గదులోకి పారుతుంది. ఎవరికి అందుబాటులో లేదు. ఇగానీటికి సంబంధించి బోర్ల పైపుల వ్యవస్థ పనితీరులు లేదు. కిచెన్, డైనింగ్ హాల్స్ లో ట్రిస్ట్ ల జారుడే ప్రమాదం ఉంది. గత ప్రభుత్వ హయాంలో ప్రారంభించిన నగిలి గదుల కొత్త భవనం నకు ప్రహరీ అంగాని గేటు సరిగా తేకపోవడం వలన పాత ఇరుకు గదుల్లోనే విద్యార్థులు నెట్టుకు వస్తున్నారు. కిచెన్లో లాల్డ్ సదుపాయం ఇంకా ఏర్పాటు కాలేదు. కంప్యూటర్ లాల్డ్ ఫ్యాకల్టీ అందుబాటులో లేదు. రిగ్యులర్ గా జరగాల్సిన మెడికల్ టెస్ట్ లు సజవుగా జరగడం లేదు. ఏరియో మొస్సులు అధ్వాన్నంగా ఉన్నాయి. సరిపడా సీలింగ్ ఫ్యాన్లు లేకపోవడంతో విద్యార్థులు ఇక్కట్లు పడుతున్నారు. సెక్షిక్ ట్యాంక్ క్లీనింగ్ జరగకపోవడం వలన డ్రైనేజీ సిండికేషన్ సమస్యలు ఎదురవుతున్నాయి. ఇంటర్ విద్యార్థులకు క్లాస్ రూమ్ బెంచీలు లేక నేలపై కూర్చొని చదువులు సాగిస్తున్నారు. పలుమార్లు విద్యార్థులకు తరచుగా జ్వరాలు రోగాలు ఎముకల నొప్పులతో ఎళ్ళవగా బాధపడుతున్నారు. ఈ సమస్యలను జిల్లా కలెక్టర్ను తెలియజేసినట్లు శ్యాంప్రసాద్ రెడ్డి విలేకరులకు తెలిపారు.

పైప్‌లైన్ పనులను అడ్డుకున్న మహిళలు

సంతబొమ్మాళి, ఆగస్టు 29(వార్త): సీతానగరం గ్రామంలో తాగునీటి పైప్‌లైన్ పనులను మహిళలు శనివారం అడ్డుకున్నారు. మూలపేట పోర్టు అల్‌లాండ్‌ఆర్ కాలనీకి సీతానగరం గ్రామం మీదుగా తాగునీటి పైప్‌లైన్లు వేస్తుండగా మహిళలు పనులను నిలిపివేశారు. తమ రింగ్‌కళ్లుగా తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. తమకు తాగునీరు అందించకుండా మా గ్రామం మీదుగా పైప్‌లైన్లు వేయడం ఏమిటని ప్రశ్నించారు. ఈ పైప్‌లైన్ ద్వారా మాకు కూడా తాగునీటి కెనక్షన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తమకు నీటి సౌకర్యం కల్పించే వరకు పనులు జరగనివ్వబోమని వీఢ్ఞించారు. దీంతో కొద్దిసేపు పనులు నిలిచిపోయాయి. ఇంతలో జనసేన కార్యకర్త ఎల్. కుమార్ వచ్చి అడ్డుకున్న మహిళలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సమస్య పరిష్కరించమని వచ్చిన తమపై ఆగ్రహం వ్యక్తం చేసిన జనసేన కార్యకర్తపై మహిళలు మండిపడ్డారు. ఇంతలో సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని మహిళలతో మాట్లాడి పైప్‌లైన్ పనులు కొనసాగించారు. తాగునీటి సమస్య పరిష్కరించాలని మహిళలు కోరారు.

Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.

Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546